**కథ**

**యుద్ధం దిగంబరంగా వీధుల్లో పరిగెత్తే యువతి లాంటిది. ఆటవిక స్థాయినుంచీ నాగరీక స్థాయికి పరిణామం చెందని ఏ కొద్దిమందికో తప్ప సభ్యసమాజంలోని వారెవరూ ఆ దృశ్యాన్ని చూసి భరించలేరు.**

# సంరక్షకుడు

మనకి అన్యాయం జరిగినప్పుడు దానికి కారణమైన వ్యక్తిని కత్తి అందుకుని కసకసా పొడిచి రెయ్యాలనిపిస్తుంది. నిజంగా చేతిలో ఆ సమయానికి కత్తివున్నా ఆ పని చెయ్యటానికి అంతరంగం అంగీకరించక మన మనస్సునే హింస పెట్టుకుంటాం. ప్రత్యక్ష శత్రువైతే దాడిచెయ్యగలం. అవకాశం వుంటుంది. మరి పరోక్ష శత్రువు విషయంలో?

ఇదంతా ఎందుకు? హింసకి హింస..శత్రువు ప్రత్యక్షమైనా పరోక్షమైనా తిరగబడటమో తిరుగుబాటో తప్పనిసరని కొందరంటే-

అంతకన్నా మానవ సంబంధాలు మెరుగుపరచుకుని..శత్రువు కన్నా శత్రుత్వాన్ని హతమార్చటం మంచిదని యింకొందరంటారు.

హింసోన్మాదం యుద్ధానికి ముందూ మానవతావాదం యుద్ధం తర్వాతా పుడతాయి. ఉత్తరార్థమంతా తటస్థవాదమే. మనిషెప్పుడూ తటస్థంగా వుండటాన్నే యిష్టపడతాడు. కాదంటే పైచేయి, ఎవరిది పైచేయిగా వుండాలన్న దగ్గిరే యుద్ధానికి తొలిపునాది పడుతుంది.

భారతదేశపు మహాచక్రవర్తి అశోకుడు కూడా యుద్ధం చేసాకే మానవతావాది అయ్యాడు.

★ ★ ★

దాదాపు యాభై ఎనిమిది రోజుల తర్వాత నిరంతరామ యుద్ధం నుంచీ విడుదలైంది ఆ దేశం. ఆ దేశంలోని ఒక ముఖ్య నగరం. బాగా ఎత్తైన ప్రాంతంలో వుంది. నగరం చాలావరకూ ధ్వంసమైంది. పౌరులంతా దాదాపుగా చనిపోయారు. కొద్దిమందో మిగిలారు. వాళ్ళందర్నీ నడిమధ్యలోని కూడలికి తరలించుకుని వచ్చారు సైనికులు, ఎనిమిది నెలల శిశువుతో సహా.

ఒకప్పుడా కూడలి చాలా రద్దీగా వుండేది. మనుషులు ఆగి శ్వాస పీల్చుకోవడానికి కూడా వీల్లేనంత బిజీగా వుండేది. బస్సులు, కార్లు, టూవీలర్లు చీమలబారుల్లా పరిగెత్తేవి. ఏరియల్ ట్రాఫికు బాగానే వుండేది. అంత ప్రగతిని సాధించిన నగరం యిప్పుడు దాదాపు నిర్మానుష్యంగా వుంది. మిగిలిన కొద్దిమంది మనుషులూ ముఖాలు వేళ్ళాడేసుకుని జీవచైతన్యం లేకుండా నిలబడివున్నారు.

ఈ మనుషుల్తో నగరాన్ని పునర్నిర్మించటం సాధ్యమయే విషయమేనా? సార్జెంటుకి చాలా నిరుత్సాహంగా అనిపించింది. కానీ తప్పదు. జరిగినది తలుచుకుంటే తన రక్తం ఉడికిపోతోంది. ఆ ఉడుకు తగ్గాలంటే ఏదో ఒకటి చెయ్యాలి. ఆ ఏదో ఒకటి చెయ్యాలంటే ముందు వీళ్ళందర్నీ తన మాటలతో ఓదార్చాలి. ఉపన్యాసాలతో ఉత్తేజపరచాలి.

ముందుగా మృతవీరుల సంస్మరణ జరిగింది. ఆయుధం పట్టి యుద్ధంలో మరణించిన సైనికులని స్మరించి నివాళులర్పించారు. ఆ తర్వాత నిస్సహాయులై శత్రుదేశం దాడుల్లో మరణించిన పౌరులనీ, పసివాళ్ళనీ కూడా మృతవీరుల కింద లెక్కకట్టి సంస్మరించారు. సైనికులకి నిర్వికారంగా నివాళి అర్పించిన జనం పౌరులని స్మరిస్తున్నప్పుడు మాత్రం పెద్దగా ఏడ్చారు. ఆపాటి స్పందన వారిలో మిగిలుంటే తిరిగి యుద్ధోన్ముఖులుగా తయారుచెయ్యటం జటిలమైనదైనా అసాధ్యం మాత్రం కాదనిపించింది సార్జెంట్‌కి.

గుండెలనిండా శ్వాస తీసుకుని, తన ఉపన్యాసాన్ని ప్రారంభించాడు.

''ప్రియమైన పౌరులారా!'' అని సంబోధించగానే జనంలో కొంత నిరసన వ్యక్తమైంది.

''నిలబడలేకుండా వున్నాం. తిండి తిని మూడు రోజులైంది'' అని ఎవరో సణగటం కూడా వినిపించింది.

వాళ్ళందరికీ తినడానికి ఫుడ్ పేకెట్స్ హైకమేండు పంపింది. వాటిని యిప్పుడే యిచ్చేస్తే ఎవరూ ఉపన్యాసం వినరు. ముందు తినాలంటారు. తిన్న తర్వాత వారి శరీరాలు బడలికతో నిద్రలోకి జారుకుంటాయి. అప్పుడింకెవరికోసం ఉపన్యసించాలి? అందుకే సార్జెంట్ వారి నిరసన ధ్వనులని పట్టించుకోలేదు.

''ప్రియమైన పౌరులారా! '' మరొకసారి సంబోధించాక వెంటనే అక్కడున్నవారికి అర్థమైంది, సార్జెంట్ చెప్పేదేదో వినక తప్పదని. వినక తప్పనిసరైనదాన్ని వినేసి వదిలించుకోకపోతే మళ్ళీ మళ్ళీ అవే మాటల్ని వినాల్సిన ప్రమాదం వుందని గ్రహించుకున్నారు. వాళ్ళేం తక్కువవాళ్ళు కాదు. డాక్టర్లు, ఇంజనీర్లు, ఐటీ ప్రొఫెషనల్స్ వున్నారు.

''ఈరోజున మనమున్న పరిస్థితి చాలా సంక్లిష్టమైనది. శత్రుదేశం మనమీద బాంబుల వర్షం కురిపించింది. నగరాన్ని విధ్వంసం చేసింది. ఒక్క ఈ నగరమనే ఏమిటి, దేశం మొత్తం విధ్వంసమైంది. కోటికి పైగా అమాయక పౌరులు మరణించారు. ఆ చనిపోయినవారిలో మీ భార్య లేక మీ భర్త..కొడుకో కూతురో..తల్లో తండ్రో తోబుట్టువులో ఎవరో కొందరున్నారు. ఏ కుటుంబంలోనూ ఒకరికి మించి మిగిలి లేరు. ఇది చాలా పాశవికమైన చర్య. మన గుండెల్ని రగిలిస్తోంది'' సార్జెంట్ చాలా భావోద్వేగంతో అన్నాడు. చివరి వాక్యాల్లోని ఆవేశానికి అతని కళ్ళు ఎరుపెక్కాయి. జనం మౌనంగా తలదించుకున్నారు.

నిజమే! అందరికీ గుండెలు మండుతున్నాయి. చెయ్యని తప్పుకి పడిన శిక్ష. బదులు తీర్చుకోలేని అసహాయత. అలా బదులు తీర్చుకున్నా అతకని జీవనశకలాలు. రాజ్యాధినేతల పాలసీల్లో విబేధాలొచ్చాయి. అందుకు ప్రజలెంతవరకూ బాధ్యులు? ఏ మేరకి బాధ్యులని పసిపిల్లల్నీ స్త్రీ పురుషుల్నీ వాళ్ళు బలి తీసుకున్నారు? వీళ్ళు బలి చేసారు? దీనికి నైతిక బాధ్యత ఎవరు తీసుకుంటారు? తీసుకుని మాత్రమేం సాధిస్తారు?

ఒక్కసారి ఎదురుగా వున్న ముఖాల వంక చూపు సారించి, మళ్ళీ తన ఉపన్యాసాన్ని సాగించాడు సార్జెంట్.

''శత్రుదేశం మీద లక్ష సంవత్సరాల యుద్ధాన్ని ప్రకటించింది మన హై కమాండు''

''ఈ యుద్ధంలో అణుబాంబులు వాడలేదుగానీ వాడివుంటే భూగోళమే జీవకోటి మీద లక్ష సంవత్సరాల యుద్ధం ప్రకటించి వుండేది'' ఒక బయోకెమిస్టు నిరసనగా అన్నాడు.

సార్జెంటు ఆ మాటల్ని ఉపేక్షించాడు. శత్రుదేశం మీద తామే ముందు అణుబాంబు ప్రయోగించాలనుకున్నారు కానీ ఆ దేశపు గూఢచారి వ్యవస్థ చాలా నిశితమైనది. వాళ్ళు మెరుపుదాడులు చేసి తమ అణుస్థావరాలన్నీ ఆక్రమించుకున్నారు.

''మనం మనదేశాన్ని పునర్నిర్మించుకోవాలి. ప్రస్తుతం యీ ప్రదేశమంతా కలుషితమైపోయింది. పంటలు పండే పరిస్థితి ఎంతమాత్రం లేదు. ఒకవైపు భవన నిర్మాణాలని చేపడుతునే



మరోవైపు వ్యవసాయం కోసం నదీలోయ ప్రాంతానికి వెళ్ళిపోవాలని వారు ఆదేశించారు

జనం నిరాసక్తంగా చూసారు.

''మొదటి పంట చేతికొచ్చేదాకా దేశంలోని ప్రతి పౌరునికీ ఆహారపు పొట్లాలని వుచితంగా సప్లై చెయ్యడానికి వారు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాలన్నీ మన శతృదేశాన్ని దుమ్మెత్తిపోస్తూ మన వైపు సహాయ హస్తాలని చాస్తున్నాయి. దేశాన్ని వెనుకటంత ప్రాభవంగా పునర్నిర్మించడానికి మనకి వనరుల్ని సమకూరుస్తున్నారు.

''ఎవరికోసం?'' అన్న ప్రశ్న అందరి ముఖాల్లోనూ వ్యక్తమైంది.

''...ఐతే మనం యిక్కడ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య మానవ వనరులు. మన కుటుంబ వ్యవస్థ పూర్తిగా నాశనమైంది. యాభై ఎనిమిది రోజుల క్రితం సుఖసంతోషాలతో పరిపుష్టంగా వున్న కుటుంబాలలో ఏ ఒక్కటీ ఈరోజున మిగిలిలేదంటే అతిశయోక్తి లేదు. జరిగిన మారణకాండకి సజీవసాక్షుల్లా మిగిలిన మీరు..నా ప్రియమైన పౌరుల్లారా! తిరిగి కుటుంబాలుగా ఏర్పడాలి. భర్తల్ని కోల్పోయిన స్త్రీలు భార్యని కోల్పోయిన మగవాడిని భర్తగా ఎంచుకోవాలి. వారిద్దరూ కలిసి అందర్నీ కోల్పోయి అనాథలుగా మిగిలిన ఈ పిల్లల్లో ఒక్కొక్కరికి తల్లిదండ్రులవాలి..''

జనంలో మళ్ళీ గుసగుసలు మొదలయ్యాయి. వాళ్ళలో వాళ్ళే మాట్లాడుకుంటున్నారు.

''ఇవేం మతిలేని మాటలు? ఆడామగా కలిసున్నంత మాత్రాన దాన్ని కుటుంబమంటారా?''

''ప్రాణాధికంగా ప్రేమించిన నా భార్యేపోయాక జీవితంలో యింకే స్త్రీ ముఖమేనా ఎలా చూడగలను?''

''నా భర్త నన్నెంతో ప్రేమించేవాడు. నన్ను పెళ్ళి చేసుకోవటం కోసం అతను తన తల్లిదండ్రుల్నీ, కోట్ల ఆస్తినీ వదులుకున్నాడు. అలాంటి వ్యక్తి స్థానంలో యింకొకర్ని స్వీకరించటం అతనికి ద్రోహం చెయ్యటం కాదూ?''

''నా యిద్దరు పిల్లలు యింటి కప్పుకింద ఛిద్రమవటం నాకళ్ళతో నేను చూసాను. బ్రతికున్న శవాన్ని నేను, కుటుంబాన్నేం తయారుచెయ్యగలను?''

''జీవితంలో అన్నీ కోల్పోయాం. అందర్నీ కోల్పోయాం. ఏం మిగిలిందని యింకా బతికుండాలి? మళ్ళీ కుటుంబ జీవనంలోకి అడుగుపెట్టి ఏం సాధించాలి? ఇంకో యుద్ధాన్నేగా?''

అందరూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. పధ్నాలుగేళ్ళ బాలుడు మాత్రం ఏమీ మాట్లాడకుండా ఆకాశం కేసి తదేకంగా చూస్తున్నాడు.

సార్జెంట్‌కి వాళ్ళమాటలు వినిపిస్తున్నాయి. అవి అర్థరహితంగా అనిపిస్తున్నాయి. వాళ్ళు మాట్లాడే ప్రతిమాట చివరా- 'ఐతేనేం?' అనే ప్రశ్న అతని కళ్ళముందు కదుల్తోంది.

మొదట్లో గుసగుసగా మొదలైన చర్చలు కాస్త వేడెక్కడంతో సార్జెంట్‌కి మళ్ళీ పనిపడింది. గొంతు సవరించుకున్నాడు.

''మీరు అన్నీ కోల్పోయిన మాట వాస్తవమే. కానీ యోధుడికి ఓటమి లేదు. ఓటమి దిశగా రాజీపడే మాటలేదు. మాతృదేశపు రుణం తీర్చు

యస్.శ్రీదేవి

కోనసాగించే బాధ్యత మన మీద వుంది. ముందుగా మన జనసంఖ్య పెంచుకోవాలి. విధినిర్వహణలో మొదటి బాధ్యత బయోకెమిస్టులది. సాధ్యమైనన్ని హ్యూమన్ క్లోన్స్ తయారుచెయ్యాలి. వాళ్ళకి సంరక్షకులు కావాలంటే మీరు కుటుంబాలుగా ఏర్పడాలి. అలాగే అదే క్లోనింగ్ ద్వారా కావాల్సినన్ని ఫుడ్ గ్రెయిన్స్‌నీ, యానిమల్స్‌నీ, పౌల్ట్రీ తయారుచేసుకోవాలి.''

సార్జెంట్ కళ్ళముందొక సుందర దృశ్యం కనిపిస్తోంది. అది భవిష్యచిత్రం. తమని పూర్తిగా దెబ్బతీసామని శత్రుదేశం భావిస్తోంది. గర్వపడుతోంది. దాని ఆ మత్తు దిగకముందే దెబ్బకొట్టే దృశ్యం.

ప్రజలకలాంటి దృశ్యాలేం తోచలేదు. వాళ్ళ కళ్ళు నిరాశానిస్పృహలతో వాలిపోయాయి. ఆ పద్నాలుగేళ్ళ కుర్రాడు ఆకాశంలో యింకా ఏదో వెతుకుతునే వున్నాడు.

తనే చొరవ తీసుకోక తప్పదనిపించింది సార్జెంట్‌కి. అతనికి యాభయ్యేళ్ళుంటాయి. పెళ్ళి చేసుకోకూడదనే నిర్ణయాన్ని తీసుకున్నాడు. దానికే కట్టుబడి వున్నాడు. కానీ అమ్మాయిలతో పరిచయాలకేం కొదవలేదు. వాళ్ళంతా చిరు అలలు. ఉత్తినే అవి ఒడ్డుని తాకి వెళ్తాయి. వాటికీ ఒడ్డుకె లాంటి అనుబంధం వుండదు. సార్జెంట్‌కి వాళ్ళతో ఎలాంటి అనుబంధం లేదు. అతని అనుబంధమల్లా తను చేసిన యుద్ధాలతోనే.

అతను తన కెరీర్లో ఎన్నోమార్లు యుద్ధం చేసాడు. అతని శరీరం మీద గాయాల తాలూకు ఎన్నో మచ్చలున్నాయి. బరువైన తుపాకుల్ని మోసి మోసి అతని భుజం కాయకాసింది. అవేవీ అతనికో లెక్కలోనివి కావు. అతని మనసెప్పుడూ యుద్ధోన్మత్తతతో కొట్టుకుంటుంది. శత్రువులని దెబ్బతీసే మార్గం వెతుకుతుంటుంది. దెబ్బ తినక తప్పనప్పుడు, తట్టుకుని నిలబడి, అవకాశం చూసుకుని ఎదురుదెబ్బ తియ్యటం కూడా తప్పని సరేననేది అతని సిద్ధాంతం.

ఇప్పుడు శత్రుదేశం మీద ఎదురుదెబ్బ తియ్యాలి. కోలుకోలేనంతగా దెబ్బతిన్నట్టు ప్రపంచాన్ని నమ్మిస్తూనే చేసేది నిశ్శబ్దంగా చేస్తూ వెళ్ళాలి. అందుకు అడుగూ, బొడుగుగా మిగిలిన ఈ జనమే..దేశమంతట యిలాగే మిగిలున్న యిలాంటి జనమే సహకరించాలి. లేకపోతే ఎలా?

ఒక్కక్షణం నిశ్వసించి ముందడుగు వేసాడు. తనెదురుగా వున్నవాళ్ళని లెక్కపెట్టాడు.

పద్దెనిమిది మంది మగవారు, పదహారుమంది స్త్రీలు, ఎనిమిది నెలల శిశువునీ పద్నాలుగేళ్ళ కుర్రవాడినీ కలుపుకుని పది మంది పిల్లలు.

మిలట్రీని సెగ్మెంట్లుగా, బెటాలియన్లుగా, ట్రూపులు..గా విడగొట్టిన అనుభవం వుంది సార్జెంటుకి. అదే అనుభవంతో ఈ జనాన్ని విభజించాడు.

ముందు స్త్రీలని పిల్లల్ని దగ్గరికి పిలుచుకొమ్మని ఆదేశించాడు. స్త్రీల మనసు చాలా సున్నితమైనది. మగవారితో కలిసి కుటుంబాలుగా ఏర్పడమంటే విముఖమైన వాళ్ళ హృదయాలిప్పుడు కరుణని వర్షించాయి. కోల్పోయిన తమ పిల్లలే గుర్తొచ్చారో చెదిరి శకలాలైన తమ దైన్యమే గుర్తొచ్చిందో..చిన్న చిన్న పిల్లల్ని అక్కున జేర్చుకుని ఏడ్చేసారు.

పద్నాలుగేళ్ళ కుర్రవాడు మాత్రం యింకా అలాగే నిలబడ్డాడు. అతన్నెవరూ దగ్గిరకి పిలవలేదు. ఒక ముసలామె మాత్రం అతనికేసి ఆశగా చూస్తున్నది. అతన్నామె చూపులు కూడా తాకలేదు.

సార్జెంట్‌కి యీ పరిస్థితి కొంత అసహనాన్ని కలిగించింది. వెళ్ళి కుర్రవాడి దగ్గిర నిలబడ్డాడు.

''ఆకాశంలో ఏం వెతుకుతున్నావు?'' మృదుత్వాన్ని గొంతులోకి తెచ్చిపెట్టుకుంటూ అడిగాడు.

''మా అమ్మా నాన్నా..చెల్లీ కూడా''

''వాళ్ళంతా యుద్ధంలో పోయారుకదూ? ఐతే ఆకాశంలో, ఏం చూస్తున్నావు?''

''చచ్చిపోయినవాళ్ళు స్వర్గానికి వెళ్తారట. స్వర్గం ఆకాశంలో వుంటుందట.''

''ఎవరు చెప్పారు?''

''మా మామ్మ''

''ఎప్పుడు చెప్పింది?''

''మా అమ్మ పోయినప్పుడు.''

''అదెప్పుడు జరిగింది?''

''నా చిన్నప్పుడు''

''మీ మామ్మ ఇప్పుడుందా?''

''లేదు. చచ్చిపోయింది. నాన్నా, చెల్లి కూడా..''

''ఎప్పుడు?''

''యుద్ధం జరుగుతున్నప్పుడు.''

కొద్దిసేపు అక్కడ నిశ్శబ్దం రాజ్యం చేసింది. పసితనంలోనే తల్లిని కోల్పోయిన యిద్దరు పిల్లల్ని ఒక ముసలమ్మ పెంచిన దృశ్యం అందరి మనసుల్లో కదిలింది. జాలి కలిగింది.

''చూడు..నీపేరు?... మీ వాళ్ళంతా పోయిన మాట నిజమేగానీ నువ్విప్పుడొక కొత్త మామ్మని సంపాదించుకోబోతున్నావు. ఇంకా కొందరు తమ్ముళ్ళు అచ్చం నీలాగే వుండేవాళ్ళు'' అన్నాడు సార్జెంట్.

ఆ కుర్రాడిలో వున్నట్టుండి చైతన్యం వచ్చినట్టైంది. గాలిలో వేగంగా కదుల్తూ, ''నాకు కొత్త మామ్మ, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు ..ఎవరూ వద్దు. నా చెల్లి నేనెంతో జాగ్రత్తగా దాచుకున్న నెమలి పించాన్ని అడిగింది. దానికది యివ్వాలి. కూలిపోయిన మా యింట్లోంచీ దాన్ని కష్టపడి వెతికి తెచ్చాను. నేనూ చచ్చిపోతాను. చచ్చిపోయి స్వర్గానికెళ్ళిపోతాను. అక్కడ మా అమ్మా నాన్నా, చెల్లీ, మామ్మా వుంటారు. దేవుడు మాకక్కడ అందమైన యిల్లు కట్టిస్తాడు'' అంటూ పరిగెత్తసాగాడు.

పిల్లవాడిలో వున్నట్టుండి వచ్చిన చైతన్యం లాంటిదే జనంలోనూ వచ్చింది. స్వర్గం, వుందో లేదో యిప్పటిదాకా ఎవరూ చూసి తిరిగి రాలేదు. ఉందేమో..అక్కడ తమవాళ్ళున్నారేమో..వాళ్ళకి తిరిగి రావాలనిపించదేమో, తామే ఎలాగా అక్కడికొస్తారని వుపేక్షించారేమో..

చిన్నతర్కం.

న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని కనిపెట్టక ముందు కూడా గురుత్వాకర్షణ వుంది. ఏపిల్ పండు చెట్టుమీంచి రాలి కిందకే పడింది. పైకెగిరిపోలేదు. ఉన్నదాన్నే ఆయన సూత్రీకరించాడు. అలాగే స్వర్గం కూడా. 'దాని ఉనికిని స్థిరపరచడానికి మరో న్యూటన్ రావాలంతే..ఈలోపే తామక్కడికి వెళ్ళటంలో తప్పేముంది?

జనం చిన్న గాలి అలలా కదిలి, కుర్రవాడిని వెంబడించారు. సార్జెంట్ తేరుకుని చూసేసరికి అంతా కొండ అంచుని వున్నారు. అతను తన సర్వీసు మొత్తంలో ఎప్పుడూ యింత ఇన్‌డిసిప్లిన్‌ని చూడలేదు.

''వద్దు..ఆగండి..'' అరుస్తూ పరిగెత్తాడు. సైనికులు అతని వెంబడి పరిగెత్తారు.

నగరం కొండపాదం మీద వుంది. క్రమంగా కొండలోయలోకి దిగుతూ ఒక దగ్గిర ఆగిపోయింది. ఆ తర్వాతి దంతా సార్జెంట్ చెప్పిన వ్యవసాయ క్షేత్రం. కొండకి రెండోవైపుని పెద్ద



**తాగొర్ధం వుంది. దూరంగా** కనిపిం పర్వతం **మీంచీ నది ఒకటి అందులోకి** దూకి నురగలు **కక్కుతూ కొంతదూరం** ప్రవహించి, యలుగా **చీలిపోయింది. అందులోంచీ** ఒకపాయ కొండలో **యర్‌కి ప్రవహించి** వ్యవసాయ క్షేత్రాని పుపయో **గపడుతుంది.** కొండకి యిటువైపు ఎం ఆహ్లాదర **కమైన దృశ్యమో**, రెండోవైపు దృ అంత **భయానకం.**

**ఆ భయానకమైన** దృశ్యాన్ని కొం అంచు **మీంచీ** ఒక్కసారి చూసి, జనం ద కేసారు. **సార్జెంట్,** సైనికులు అక్కడికి చేర నేసరికి **కొండ** అంచుమీద ఎవరూ లేరు. నీళ్ల కొట్టు **కుపోతున్న** నల్లటి చుక్కలు మాత్ర కనిపిం చాయి.

సార్జెంట్ ఎప్పుడూ జనావాసాల మధ్య న్నవాడు కాదు. కుటుంబ జీవితాన్ని గురించీ దులోని రాగద్వేషాల గురించీ తెలిసినవాడు కాద అతనికి తెలిసిందల్లా బేరక్సూ, బంకర్లూ, ల్జర్లూ, వాళ్ళతో సహజీవనం. ఇంతమంది జ - అంత గొప్ప ఆశయసాధన ముందుండగా ఎం కు చచ్చి పోయారో ఏమాత్రం అర్ధమవలేదు.

వెంటనే హై కమేండుకు రిపోర్ట్ చేసాడు. ''ఇక్కడ మన ఆశలన్నీ కుప్పకూలి కమేం డర్..'' ఎటెన్షన్లో నిలబడి చెప్పాడు. '' ం మతి భ్రమించిన వాళ్ళలాగా నదిలోకి దూకి త్మహత్య చేసుకున్నారు. దీనికంతటికీ కారణం ప ల్లుగేళ్ళ బాలుడు.. పైనెక్కడో స్వర్గం వుందనే తని పిచ్చి నమ్మకం'' అతని గొంతులో అంతులే విషాదం ధ్వనించింది.

''ఐతే అక్కడెవరూ మిగిలిలేరా?'' మాండర్ గొంతు పిడుగులా ధ్వనించింది.

''లే..వున్నాడు. ఒక నిస్సహాయ శి వు. ఎని మిది నెలలవాడు. అతను తనుగా లలేడు. అందుకే ఆత్మహత్య చేసుకోలేకపో డు..'' సార్జెంట్ ముఖం ప్రకాశవంతమైంది. సం ఒక రేనా మిగిలినందుకు.

''అంతమంది జనం ఆత్మహత్య చేసుకున్నారంటే అది నీ వైఫల్యమే ఔతుంది. నువ్వా శిశువుని తీసుకుని వెంటనే యిక్కడికొచ్చెయ్'' అన్న ఆజ్ఞతో ఫోన్ డిస్కనెక్ట్ అయింది.

సార్జెంట్ చిన్నబుచ్చుకున్నాడు. ఇప్పుడేం జరుగుతుందో అతనికి తెలుసు. మొదట తనకి క్వార్టర్‌గార్డ్ పడుతుంది. తర్వాత తనని తక్కువ రేంకుకి డీప్రమోట్ చేస్తారు. కమేం డరు అన్నాడనో, తనకి శిక్షపడుతుం దనో కాదుగానీ ప్రస్తుత పరిస్థితిలో ఒక డాక్టర్నో యింజనీర్నో కంప్యూటర్ ప్రొఫెషనల్‌నో కోల్పోవటమంటే ఒక వ్యవస్థనీ, కొన్ని సంవత్సరాల కృషినీ కోల్పోయినట్టే. ఇప్పటికిప్పుడు హ్యూమన్ క్లోన్స్‌ని తయారుచేసి జనసంఖ్యని పెంచవచ్చుగానీ వాళ్ళని ఒక్కొక్క రంగంలో తీర్చిదిద్దాలంటే ఎంత టైం కావాలి? ఎన్నేళ్ళు పడుతుంది? ఎవర్నైతే తను శత్రుదేశం మీద దాడికి ఆయుధాలనుకున్నాడో ఆ మానవాయుధలన్నీ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాయి? ఎందుకు? ఆలోచిస్తూనే సార్జెంట్ కొండదిగి క్రిందికొచ్చాడు. ఇప్పుడతని ఆఖరి ఆశ గాయపడ్డ శిశువు మాత్రమే. అతడికి తను సంరక్షకుడౌతాడు. అతడికే కాదు, అతడి క్లోన్స్‌కి కూడా. వాళ్ళని పెంచి, తనకనుగుణంగా తీర్చిదిద్దుతాడు. సుశిక్షితులైన సైనికులుగా తయారుచేస్తాడు. అతని గుండె కొద్దిగా పొంగింది.

ఎప్పుడో చితికిపోయిన బాల్యంలోని ఒక జ్ఞాపకం తూటాలా మనసు పొరలని ఛేదించుకుని పైకెగిసింది.

సార్జెంట్ చాలా చిన్నవాడప్పుడు. వ్యవసాయక్షేత్రంలోని పచ్చికమైదానంలో పరిగెడుతున్నాడు. సీతాకోకచిలుకల్నీ, తూనీగల్నీ వెంటాడుతున్నాడు. మెల్లిగా కదిలివచ్చి తనని తాకుతున్న గాలి అలలకి కిలకిలా నవ్వుతున్నాడు. తన గొంతులో కలిసిపోతూ యింకెవరిదో గొంతు. ఎవరిది? తన తల్లిదా? తండ్రిదా? తనకో తల్లీ తండ్రీ వుండేవారా? వాళ్ళకి తను పుట్టాడా? అప్పుడు క్లోనింగ్ లేదు కాబట్టి పుట్టేవుంటాడు.

ఆ తర్వాతేమీ గుర్తులేదు సార్జెంట్‌కి. ఎవరెవరో చెప్పిన నిజాలు మాత్రమే గుర్తున్నాయి. తల్లీతండ్రీ సివిల్ వార్‌లో చనిపోయారు. ఒక సైనికుడు తనని సంరక్షించి పెంచాడు. ఆ తర్వాత ఆర్మీలో చేరాడు. ఇప్పుడు చరిత్ర పునరావృతమౌతోంది.

గాయపడ్డ శిశువుని సమీపించాడు సార్జెంట్. బాంబుదాడిలో అతని యిల్లు కూలిపోయింది. అతని తల్లిదండ్రులు యింటికప్పు మీదపడి చనిపోయారు. ఇతనా శిథిలాల్లో యిరుక్కుపోతే సైనికులు బైటికి తీసారు. రెండున్నర అడుగుల పొడవు మాత్రమే వున్న శరీరం నిండా గాయాలు. ఏవో మందులు వేసి తాత్కాలిక వైద్యం చేసినా గాయాల నొప్పి అతన్ని బాధిస్తుండటం చేత నిద్రలోనే ఏడుస్తున్నాడు. ముఖం చికిలిస్తున్నాడు.


సార్జెంట్ మనసు ద్రవించింది. మానవత్వపు తొలి వీచికలు అతన్నుంచీ వీచాయి. వంగి అతన్ని చేతుల్లోకి జాగ్రత్తగా ఎత్తుకుని నడవసాగాడు. శిశువు ఒళ్ళు చాలా వేడిగా వుంది. అతడికి బాగా జ్వరంగా వుందని అర్థమైంది సార్జెంట్‌కి. నడక వేగం పెంచాడు.

సార్జెంట్ నడకవేగం పెరుగుతున్నట్టే శిశువు అంతర్గత కదలికల్లో కూడా మార్పులొచ్చాయి. వడివడిగా కొట్టుకుంటున్న అతని గుండె ఆగిపోయింది. శరీరం క్రమంగా చల్లబడి బరువెక్కింది.

చావంటే ఏమిటో ఎన్నోసార్లు సార్జెంట్ అతి సమీపంలో చూసినా కూడా అదంతా బీభత్సమైనది. ఈ నిశ్శబ్దపు చావుని సార్జెంట్ అంతరంగం ఒప్పుకోలేకపోయింది.

ఇప్పుడు తన గమ్యం ఏమిటి? ఇంతమంది జనం చావకుండా ఆపలేకపోయినందుకు శిక్ష తప్పదు. ఈ శిశువు తన ఆఖరి ఆధారం అనుకుంటే వీడూ పోయాడు. ఇంక తను సాధించాల్సినదేమిటి? శిక్ష అనుభవించటానికి బ్రతకాలా? అనుభవిస్తూ చచ్చిపోవడానికా? ఈ దేశం ఏమైతే తనకెందుకు? శత్రుదేశం ఏమైతే తనకేమి? దేశ పునర్నిర్మాణంలో తనకి భాగం వుండదు. అలాంటి బ్రతుకు మీద తనకి కాంక్షలేదు.

అతనికి హఠాత్తుగా అర్థమైంది- అంతమంది నదిలోకి దూకి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో. వాళ్ళు, తల్లిదండ్రులూ భార్యాబిడ్డలనే కుటుంబ బాంధవ్యాల మధ్య పెరిగారు. ఆ పరిధిలోనే కొన్ని ఆశయాల్నూ, ఆకాంక్షలూ పెంచుకున్నారు. అన్నిటినీ కోల్పోయిన వాస్తవం వాళ్ళకి బ్రతుకుని అర్థరహితంగా చూపింది. వారికి యుద్ధంతోగానీ దేశాల దౌత్య వ్యవహారాలతోగానీ సంబంధం లేదు.




అతనికింకా విశదంగా అర్థమైంది. దేనికోసమైతే అంకితమయ్యారో అవి సాధించలేనప్పుడు, జీవితమే తృణప్రాయంగా అనిపిస్తుంది మనుషులకి.

సార్జెంట్ ఒక్కక్షణం ఆగాడు. వెంటవస్తున్న సైనికులు కొద్దిదూరంలో వున్నారు. హోల్‌స్టర్‌లోంచీ పిస్టల్ తీసాడు. కణతకి గురిపెట్టుకోవటం, అక్కడికక్కడే కుప్పకూలటం (క్షణాల్లో) జరిగిపోయాయి.

♣